# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 01.07.2025 | 24 క్యారెట్లు 1,00.750 | కిలో వెండి 1,20,000 | 26 °C | సంపుటి:3 | సంచిక:183

www.vishalabharati.com


## సిగాచి ఫార్మా ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి

- సిగాచి ఫార్మా పరిశ్రమలో ఘోర ప్రమాదం
- ఈ ప్రమాదంలో ఇప్పటికే 12 మంది ప్రాణాలు పోయాయి
- మృతులకు తన సంతాపం ప్రకటించారు బీఆర్ఎస్ అగ్రనేత
- చనిపోయిన వారిని ఆర్థికంగా ఆదుకోవాలని సూచన



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతిచెందడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతులకు తన సంతాపం ప్రకటించారు. మృతుల సంఖ్య ఇంకా పెరగనున్నదనే వార్తలు వినపడుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ప్రమాదానికి కారణాలపై

## తెలంగాణ బీజేపీకి
# కొత్త సారధి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది రామచందర్ రావు
- విద్యార్థి రాజకీయాల్లోనే రామచంద్రరావు ఒక సంచలనం
- ఏబీవీపీని బలోపేతం చేయడంలో రామచంద్రరావు కీలక పాత్ర
- బీఏ చదువుతూ 3 ఏళ్ల పాటు ఏబీవీపీ అధ్యక్షుడిగా కొనసాగారు
- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా (1977-85) నగర ఉపాధ్యక్షుడిగా సేవలందించారు
- 1986లో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఉస్మానియా వర్సిటీలో విద్యార్థి సంఘాల ప్రభావం అంతా ఇంతా కాదు. విద్యార్థి సంఘాల నాయకులుగా పనిచేసిన వారే ఆ తరువాత రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తూ గవర్నర్లుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, రాష్ట్ర మంత్రులుగా అనేక పదవులు చేపట్టారు. తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసింది. రెండు దశాబ్దల క్రితం వరకు విద్యార్థి సంఘాల పోరాటాలు, విద్యార్థి సంఘం ఎన్నికలు ఎమ్మెల్యే ఎన్నికలకు మించి ఉత్కంఠగా సాగేవి. ముఖ్యంగా ఈ నేపథ్యంలో అసలు ఎవరీ రామచంద్రరావు? బీజేపీ నాయకత్వం ఆయన పేరునే కీలకమైన రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేసిందనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కొందరు ప్రత్యర్థులు రామచంద్రరావును సోషల్ మీడియా, యూ ట్యూబ్ ఛానల్స్ లో డమ్మీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎన్.రామచంద్రరావు విద్యార్థి, రాజకీయ నేపథ్యంపై వాస్తవాలు మీ ముందుంచుతున్నాం.

**పోలీసులతో లాఠీ దెబ్బలు తిన్న రామచంద్రరావు..**

ఎన్.రామచంద్రరావు అంటే న్యాయవాదిగా, మాజీ ఎమ్మెల్సీగా మాత్రమే ఈ తరానికి తెలుసు. కానీ విద్యార్థి రాజకీయాల్లోనే రామచంద్రరావు ఒక సంచలనం. అందులోనూ ఉస్మానియా యూనివర్శిటీలో ఏబీవీపీ మనుగడలో లేని సమయంలో రామచంద్రరావు ఏబీవీపీలో చేరి ఆ సంఘాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 1977 నుండి 80 వరకు రైల్వే డిగ్రీ కాలేజీలో బీఏ చదువుతూ 3 ఏళ్ల పాటు ఏబీవీపీ అధ్యక్షుడిగా కొనసాగారు. ఓవైపు ఉద్యమాలు చేస్తూనే మరోవైపు ఎం.ఏ (1980-82), ఎల్.ఎల్.బీ (1982-85)

మిగతా 2లో



# భారీ పేలుడు..

## 16 మంది మృతి





- తెలంగాణలో ఘోర పారిశ్రామిక ప్రమాదం జరిగింది
- పటాన్ చెరు ఇండస్ట్రియల్ ప్రాంతం పాశమైలారంలో భారీ పేలుడు సంభవించింది
- ప్రమాద వివరాలను తెలుసుకున్న సీఎం రేవంత్
- ఘటనపై స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ
- సిగాచి కెమికల్స్ లో ప్రమాదవశాత్తు రియాక్టర్ పేలడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది
- ఈ ప్రమాదంలో ఇప్పటికే 16 మంది చనిపోయారు
- చాలామంది కార్మికులు ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు సమాచారం

2

# బీజేపీకి రాజా సింగ్ రాజీనామా

- తెలంగాణ బీజేపీకి రాజాసింగ్ రాజీనామా ప్రకటించారు
- ధ్యక్ష పదవి కోసం ఆయన చాలా ప్రయత్నాలు చేశారు
- పట్టించుకోకపోవడంతో రాజీనామాకు సిద్ధమయ్యారు
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావును హైకమాండ్ ప్రకటించింది
- ఎమ్మెల్యే పదవికి కూడా రాజాసింగ్ రాజీనామా చేశారు
- రాజీనామా లేఖలను కిషన్ రెడ్డికి ఇచ్చానన్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ బీజేపీకి రాజాసింగ్ రాజీనామా ప్రకటించారు. అధ్యక్ష పదవి కోసం ఆయన చాలా ప్రయత్నాలు చేశారు. పట్టించుకోకపోవడంతో రాజీనామాకు సిద్ధమయ్యారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావును హైకమాండ్ ప్రకటించింది. పార్టీతో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను కిషన్ రెడ్డికి ఇచ్చానన్నారు. పార్టీ సింబల్ పై గెలిచినందున రాజీనామా లేఖ కిషన్ రెడ్డికి ఇచ్చానని ఆయన స్పీకర్ పంపాలన్నారు. మీకో దండం.. మీ పార్టీకో దండం అని రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కోసం సర్వం త్యాగం చేశానని.. టెర్రరిస్టులకు టార్గెట్ అయ్యానన్నారు. బీజేపీకి రాజీనామా చేసినా హిందూత్వం కోసం పోరాడుతూనే ఉంటానని ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడుతున్నామన్నారు. బీజేపీ అధికారంలోకి రావొద్దనేవారు పార్టీలో ఎక్కువగా ఉన్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు నామినే,న్ వేసేందుకు కూడా అవకాశం ఇవ్వలేదని రాజాసింగ్ ఆరోపించారు. అధికారికంగా రామచంద్రరావు పేరు ప్రకటించక ముందు కూడా రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే బీజేపీకే తీవ్ర నష్టం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలి. అయితే బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలంటే పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. కానీ పార్టీ పట్టించుకోకపోడంతో రాజీనామా చేశారు. హిందత్వ వాదంలో ఘాటైన వాదన వినిపించే రాజాసింగ్ పాతబస్తీలో మజ్లిస్ కు ప్రధాన ప్రత్యర్థిగా ఉన్నారు. గోషామహల్ నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టింది. మైనార్టీలను రెచ్చగొట్టేలా కార్యక్రమాలు చేపట్టారని ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఆ సమయంలో బీజేపీ కూడా సస్పెండ్ చేసింది.జైలు నుంచి విడుదలైన తర్వాత..

మిగతా 2లో



# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం..!

- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరణ
- కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ ఏపీ ప్రభుత్వానికి స్పష్టం చేసింది
- ప్రాజెక్టుపై భారీగా అభ్యంతరాలున్నాయని పేర్కొంది
- గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ ఏపీ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై భారీగా అభ్యంతరాలున్నాయని పేర్కొంది. అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ తీర్పును పరిశీలించాల్సి ఉందని పేర్కొంది. పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని చెప్పింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను పరిశీలించి కమిటీ.. 1983లో గోదావరి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం,

మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
1.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం..!

మొదటి పేజీ తరువాయి

ఏపీ-తెలంగాణలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతులు జారీ చేయడం సాధ్యమవుతుందని కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుకు అనుమతుల కావాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ సమీక్ష తప్పనిసరని తెలిపింది. ప్రాజెక్ట్ నివేదికలో లోపాలున్నాయని.. నీటి పంపకాల్లో జీడబ్ల్యూడీటీ తీర్పును ఉల్లంఘించేలా ఉన్నదని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. అనుమతుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు మొదట డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించాలని, వారిచ్చే సూచనల ఆధారంగానే నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొంది. దీనిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. సెంట్రల్ వాటర్ కమిషన్, జీడబ్ల్యూదీటీ పరిశీలించకుండా బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇచ్చేది లేదని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తేల్చి చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇది బీఆర్ఎస్ పార్టీ పోరాటం విజయం.. తెలంగాణ విజయమన్నారు. బనకచర్ల పేరిట తెలంగాణ గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోయే ఏపీ కుట్రలకు ఇది చెంపపెట్టని.. తెలంగాణ నీటి హక్కులకు అన్యాయం చేసే విధంగా రూపొందించిన బనకచర్ల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిలిపివేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని తెలియజేస్తున్నామన్నారు.

## బీజేపీకి రాజా సింగ్ రాజీనామా


మొదటి పేజీ తరువాయి

ఎన్నికల అభ్యర్థిగా ఖరారు చేసే ముందే.. రాజాసింగ్ సస్పెన్షన్ ఎత్తివేశారు. ఇటీవలి కాలంలో రాజాసింగ్ తెలంగాణ బీజేపీ నాయకత్వంపై, ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వంటి సీనియర్ నేతలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బీజేపీ నాయకులు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారని, పార్టీని "అమ్ముకుంటున్నారని" ఆయన ఆరోపించారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకంలో పారదర్శకత లేదని, కొందరు నాయకులు తమ గ్రూప్‌లను ఏర్పాటు చేసుకుని పార్టీకి నష్టం కలిగిస్తున్నారని ఆరోపిస్తున్నారు.



# భారీ పేలుడు..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణలో ఘోర పారిశ్రామిక ప్రమాదం జరిగింది. హైదరాబాద్ శివారులోని పటాన్ చెరు ఇండస్ట్రియల్ ప్రాంతం పాశమైలారంలో భారీ పేలుడు సంభవించింది. సిగాచి కెమికల్స్ లో ప్రమాదవశాత్తు రియాక్టర్ పేలడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇప్పటికే 16 మంది చనిపోగా చాలామంది కార్మికులు ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. కాబట్టి మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు సమాచారం.సిగాచి ఇండస్ట్రీస్ లో ప్రస్తుతం ఇంకా మంటలు ఎగసిపడుతున్నాయి. దీంతో పటాన్ చెరుతో పాటు సంగారెడ్డి నుండి ఫైరింజన్లు అక్కడికి చేరుకుని మంటలను అదుపుచేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదే సమయంలో గాయపడిన కార్మికులను హాస్పిటల్ కు తరలించే సహాయక చర్యలు కూడా కొనసాగుతున్నాయి. శిథిలాల కింద మరో 15 మంది కార్మికులు ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే ఇటీవలకాలంలో జరిగిన అతిపెద్ద పారిశ్రామిక ప్రమాదంగా ఈ ఘటన నిలుస్తుంది.ఈ రియాక్టర్ పేలుడు దాటికి ప్రమాదకర వాయువులు కూడా వెలువడే అవకాశాలున్నాయి... ఇప్పటికే ప్రమాదం జరిగిన ఈ సిగాచి కంపెనీకి పరిసర ప్రాంతాల్లో పొగలు కమ్ముకుని ఘాటు వాసన వ్యాపించింది. దీంతో అక్కడి కార్మికులే కాదు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కాబట్టి ఇటువైపు ఎవరూ రావద్దని పోలీసులు, అధికారులు సూచిస్తున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు మాస్కులు ధరించి కనిపిస్తున్నారు.

**సిగాచి ప్రమాదంపై సీఎం రేవంత్ రియాక్ట్...**

ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే మంత్రి దామోదర రాజనర్సింహ ఘటనాస్థలికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని పరిశీలించిన ఆయన ఈ వాయువులు చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రసరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఇక మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా సంగారెడ్డి కలెక్టర్ ప్రావిణ్యకు ఫోన్ చేసి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కూడా ఈ దుర్ఘటన విషాదకరమని అన్నారు.

**కేంద్ర ప్రభుత్వ ఎక్స్ గ్రేషియా..**

హైదరాబాద్ శివారులోని పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి ఇండస్ట్రీస్ రియాక్టర్ పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపిన ఆయన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున చనిపోయినవారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడ్డవారి కుటుంబాలకు రూ.50 వేల ఆర్థికసాయం ప్రకటించారు.

**సిగాచి ప్రమాదం ఎలా జరిగింది?**

ఉదయం 9 గంటల సమయంలో సరిగ్గా కార్మికులు పనిలో చేరగానే ఈ ప్రమాదం జరిగింది. అందువల్లే ప్రాణనష్టం ఎక్కువ జరిగింది. అయితే భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమే ఈ ప్రమదానికి కారణమా లేక సాంకేతిక సమస్యలేమైనా తలెత్తాయా? అన్నది తెలియాల్సి ఉంది. అప్పుడే విధుల్లో చేరిన కార్మికులు పనిలో నిమగ్నమై ఉండగా ఒక్కసారిగా రియాక్టర్ భారీ శబ్దంతో పేలింది. దీంతో అందులోని రసాయనాలు, వెలువడిన వాయువుల కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో కార్మికులు చిక్కుకున్నారు. ఈ పేలుడు దాటికి ఓ భవనం కుప్పకూలిపోగా మరో భవనానికి బీటలు వారాయి. కూలిన భవనం శిథిలాల కింద ఇంకా కార్మికులు చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. అయితే ప్రమాదకర వాయువులతో పాటు మంటలు చెలరేగడం సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తున్నాయి. ఫైర్ సిబ్బందితో ఎన్డిఆర్ఎస్ బలగాలు సహాయక చర్యలు చేపడుతూ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

**సిగాచి కంపనీ ఎక్కడిది?**

సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ భారతదేశానికి చెందిన సంస్థ... దీని ప్రధాన కార్యాలయం గుజరాత్ లోని వడోదరలో ఉంది. ఈ కంపనీని 1989లో స్థాపించారు. ప్రస్తుతం ఈ కంపనీ హైదరాబాద్ తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో విస్తరించి ఉంది. ఇది మైక్రోక్రిస్టలైన్ సెల్యులోజ్ (కలప గుజ్జునుండి వచ్చే ఒక రకమైన సెల్యులోజ్) తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇది ఫార్మాస్యూటికల్, ఫుడ్ అండ్ న్యూట్రాస్యూటికల్, సౌందర్య సాధనాలు, రసాయనాల తయారీలో ఎంతగానో ఉపయోగపడుతుంది.

# సిగాచి ఫార్మా ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

విచారణ జరిపించాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. చనిపోయిన కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# మున్సిపల్ కమిషనర్ ని సన్మానించిన సుర్వి నరసింహ గౌడ్

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బత్తుల విప్లవ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో వున్న ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న కోమటిరెడ్డి నరసింహారెడ్డి నీ చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా కోమటిరెడ్డి నర్సిరెడ్డి ఆయన ఒక మృతి స్వభావి అని, ఆయన చేసిన అభివృద్ధిని పనులను గుర్తు చేస్తూ ఆయన పట్టణ ప్రజల మరియు ప్రజాప్రతినిధుల పట్ల ఆయన నడుచుకున్న విధానం,ప్రేమ ఆప్యాయతలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయం ధర్మకర్త వర్కాల శిరీష రవి గౌడ్, ఆంధ్రజ్యోతి విలేకర్ రాఘవరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,సిపిఎం నాయకులు ఉప్కాల శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త మంగయ్య, ప్రాతికేయలు సతీష్,9వ వార్డు అధ్యక్షులు మలిగే మల్లేష్, తూర్పునూరు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీజేపీకి కొత్త సారధి

మొదటి పేజీ తరువాయి

పూర్తి చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా (1977-85) నగర ఉపాధ్యక్షుడిగా సేవలందించారు.రామచంద్రరావు తండ్రి ప్రొఫెసర్. ఉస్మానియా వర్సిటీ పరిధిలోనే నివాసం ఉండేవారు. బ్రాహ్మణ కుటుంబం కావడంతో ఉద్యమాలకు స్వతహాగా దూరంగా ఉండేవారు. కానీ రామచంద్రరావు మాత్రం ఏబీవీపీలో ఉంటూ విద్యార్థుల పక్షాన ఉద్యమాలకు నాయకత్వం వహించడమే రాడికల్ స్టూడెంట్స్ తో నేరుగా తలపడ్డ సందర్భాలెన్నో ఉన్నాయి. 1975 నుండి 95 వరకు తెలంగాణ పూర్తిగా మావోయిస్టులకు అడ్డగా మారిన సమయం. రాడికల్స్ హవా నడుస్తున్న సమయంలోనే వారికి ఎదురొడ్డి పోరాడిన నాయకుడు.ఉస్మానియా వర్సిటీ లైబ్రరీలో రామచంద్రరావు ఉన్న సమయంలో ఏకంగా నక్సలైట్లు అక్కడికి వచ్చి రామచంద్రరావుపై తీవ్రంగా దాడి చేయడమే కాకుండా కాళ్లు, చేతులు విరగ్గొట్టి వెళ్లారు. దాదాపు రెండు నెలలపాటు ఆసుపత్రిలో మంచానికే పరిమితమైన రామచంద్రరావు ఆ తరువాత రాడికల్స్ కు వ్యతిరేకంగా మరింత ఉధృతంగా పోరాటాలు చేశారు. విద్యార్థుల పక్షాన ఉద్యమాలు చేసిన రామచంద్రరావుపై అటు రాడికల్స్ తోపాటు ఇటు పోలీసుల చేతిలోనూ పలుమార్లు లాఠీ దెబ్బలు తిన్నారు.

**న్యాయవాదిగా ఉద్యమకారులకు అండగా..**

1986లో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ ప్రారంభించిన ఆయన, జిల్లా కోర్టులు, నాంపల్లి మెట్రోపాలిటన్ కోర్టులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయ సేవలందించారు. 2012లో హైకోర్టు ఆయనను సీనియర్ అడ్వకేట్ గా గుర్తించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో, హైకోర్టులు, ట్రిబ్యూనల్స్‌లలో క్రిమినల్, సివిల్, రాజ్యాంగ సంబంధిత కేసుల్లో ప్రాక్టీస్ చేస్తున్నారు. ప్రజల పక్షాన అనేక కేసులు వాదించి గెలిచారు. ఇక బీజేపీ నేతలకు న్యాయ సహాయం విషయంలో రామచంద్రరావు ఎప్పుడూ ముందుండే వారు. ప్రజా సమస్యలపై, పార్టీ కార్యక్రమాల్లో భాగంగా ఉద్యమాలు చేసి జైలు పాలైన బీజేపీ నేతల పక్షాన న్యాయపోరాటం చేసి జైలు నుండి బయటకు తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారు.

**రామచంద్రరావు రాజకీయ ప్రస్తానం...**

1986లో బీజేపీలో చేరి హైదరాబాద్ లోని రవీంద్రనగర్ డివిజన్ నుండి కార్పొరేటర్ గా పోటీ చేశారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా (1980-82), నగర ఉపాధ్యక్షుడిగా (1986-90) పనిచేశారు. బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్‌లో రామచంద్రరావు క్రియాశీల పాత్ర పోషించారు. లీగల్ సంయుక్త కన్వీనర్ (1999-2003), కన్వీనర్ (2003-06)గా బాధ్యతలు నిర్వర్తించారు. జాతీయ లీగల్ సెల్ సంయుక్త కన్వీనర్ (2006-10), బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా (2007-09), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా (2009-12), ముఖ్య అధికార ప్రతినిధిగా (2012-15) పనిచేశారు. 2015లో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై 2021 వరకు ఫ్లోర్ లీడర్గా సేవలందించారు. బీజేపీ హైదరాబాద్ నగర అధ్యక్షుడిగా పనిచేశారు రామచంద్రరావు.

**వివాదాలకు దూరం.. విధేయతకు కేరాఫ్ అడ్రస్..**

ఎన్.రామచంద్రావుకు పార్టీలో, బయట కలుపుగోలు మనిషిగా పేరుంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరితో నవ్వుతూ సఖ్యతగా మాట్లాడే నాయకుడు. పాత, కొత్త తరం నాయకులందరినీ కలుపుకుపోయే వ్యక్తిత్వం ఆయన సొంతం. రామచంద్రరావు ఎక్కడ ఉంటే అక్కడ నవ్వులుంటాయని, టెన్షన్ మటుమాయమవుతుందని పార్టీ నేతలంతా సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. విధేయతకు కేరాఫ్ అడ్రస్ గా రామచంద్రరావు నిలుస్తారని, హైకమాండ్ ఒక పని అప్పగించిందంటే అది పూర్తి చేసేదాకా కష్టపడతారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.ఇలా పార్టీలో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వివాందాలకు దూరంగా ఉండటంతోపాటు , పార్టీపై పెట్టుకున్న నమ్మకం, కష్టపడే తత్వం ఈరోజు రామచంద్రరావును బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి హొదాలో నిలిపాయంటూ సన్నిహితులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## ప్రజావాణికి 73 ఫిర్యాదులు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగర కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారానికై ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 73 దరఖస్తులు అందాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న దాసరి రాహుల్ ప్రదీప్



**కూకట్ పల్లి, విశాలభారతి:**

ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జ్ దాసరి రాహుల్ ప్రదీప్ పుట్టినరోజు పురస్కరించుకుని ఆయనతో పాటు బాల్యమిత్రుడు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు తెల్ల హరికృష్ణ లు కలిసి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం దాసరి రాహుల్ ప్రదీప్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మీడియా రంగంతో పాటు వ్యాపార రంగంలో మరింత ఉన్నత స్థాయి కి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాహుల్ తల్లిదండ్రులైన దాసరి శ్రీనివాస్ రావు మైనేని ప్రసన్న ల జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలను చేస్తూ యువతకు మార్గదర్శిగా నిలుస్తూ ఎన్నో సేవ కార్యక్రమాలను చేస్తు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అన్నా అంటే నేనున్నానని ప్రతి ఒక్కరికి సాయం చేసే మంచి మనసున్న వ్యక్తని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని హరికృష్ణ కోరారు.



# జర్నలిస్ట్ స్వేచ్ఛకు ఘనంగా నివాళి

**చిట్యాల, విశాలభారతి:**

మీడియా జర్నలిస్ట్ స్వేచ్ఛ ఓటర్కర్ ఆకస్మిక మరణం చాలా బాధాకరం. ఆమె ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ టీయూడబ్ల్యూ జే (హెచ్143) చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స శ్రీనివాస్, టీయూడబ్ల్యూ జిల్లా కార్యదర్శి మూడ వేణు, టీయూడబ్ల్యూ చిట్యాల మండల అధ్యక్షులు కారంపూరి మధు, కోశాధికారి చెన్నోజు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు బొడిగే విజయ్, టీయూడబ్ల్యూ నియోజకవర్గ కార్యదర్శి గుండ్లపల్లి వెంకన్న, సాంస్కృతిక కార్యదర్శి మూడ వెంకటాద్రి, కార్యవర్గ సభ్యులు రేగొండ వేణు మాధవ్, జిట్ట నరేష్, కొమ్మిడాల మహేందర్ రెడ్డి, దేశపుని సాయికుమార్ లు పాల్గొన్నారు.




# అక్షరాస్యత పై అవగాహన సదస్సు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

నవ భారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా సోమవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బండ్లగూడ జాగీర్, నార్సింగి, మణికొండ మునిసిపాలిటీల మెప్మా సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కమిషనర్ శరత్ చంద్ర, గండిపేట మండలం ఎంఈఓ విజయ్ కుమార్, ఉల్లాస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల విద్యావకాశం కోల్పోయిన 15 సంవత్సరాలు, ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు డిజిటల్ అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత, వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్యను అందించడం తదితర అంశాలపై చర్చించారు. మణికొండ జిహెచ్ఎం నిరంజన్, హైదర్ షా కోట్ జిహెచ్ఎం సైది రెడ్డి, ఆయా మున్సిపాలిటీల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# నాలాను రక్షించండి కమిషనర్ కి వినతిపత్రం

## రా చెరువు నాలా కబ్జా నుంచి రక్షించండి

## సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్

**బోడుప్పల్, విశాలభారతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రా చెరువు నాలాను కబ్జా నుంచి రక్షించాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రా చెరువు కింద 33 అడుగుల నాలా ఉంది. ఇటీవల కాలంలో 12 అడుగులతో వాటర్ స్టాము (నాలా) పనులు చేపట్టారు. మరో 12 అడుగులతో రోడ్డు వేశారు. పక్కనే అంబేద్కర్ కాలనీ ఆనుకొని ఉన్నది. ఈ కాలనీకి ఆనుకనే ఉన్న నాలా కి ఓ వ్యక్తి 50 గజాలను స్థలం ఆక్రమించుకొని ఇటీవల ఇందిరమ్మ స్కీం కింద నిధుల మంజూరు చేయించుకొని పాత ఇంటిని కూల్చివేసి, నాలా స్థలం మరియు పాత ఇంటి స్థలములు కలుపుకొని నిర్మాణం చేపట్టాడు నాలా స్థలంలో పిల్లర్లు వేసి ఆక్రమించుకొని నిర్మాణం చేస్తున్నాడు కావున ఇట్టి నిర్మాణం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మేడిపల్లి మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి మండల కార్యదర్శి కే మహాలక్ష్మి మేడిపల్లి మండలం కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు, నర్సమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీంద్ర చారి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రామిస్తూ నిత్యం ప్రజల సమస్యకై పోరాడే నాయకుడు, సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి తో పాటు సిపిఐ పార్టీ రంగా రెడ్డి జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదం

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్

**మణుగూరు, విశాలభారతి:**



కేంద్రంలో బిజెపి మతం ముసుగులో రాజ్యాంగాన్ని రద్దుచేసి మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని, దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక శ్రామిక భవనంలో మండల స్థాయి రెండు రోజుల సిపిఎం రాజకీయ శిక్షణా తరగతుల సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు జండా ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ గా సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు వ్యవహరించారు, మతోన్మాదం నేటి కర్తవ్యం అనే అంశాన్ని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతతత్వ రాజకీయాలు భారతదేశానికి పెను ప్రమాదంగా మారాయని అన్నారు. మతం అనేది ప్రజల జీవన విధానంలో భాగంగా ఉందన్నారు ప్రజల మతాన్ని రాజకీయాలకు ఉపయోగించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు, కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు, మత తత్వాన్ని పెంచుతూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటున్న బిజెపిని గద్దె దించాలన్నారు, మతం ముసుగులో అదికారంలోకి వచ్చి దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని అన్నారు సిపిఎం మతానికి వ్యతిరేకం కాదని, మత ఉన్మాదానికి వ్యతిరేకం అన్నారు, ప్రజా సమస్యల పై , మతోన్మాదం పై రాజీలేని పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనతా ప్రజాస్వామిక విప్లవ సాదనే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పని చేయాలన్నారు. భారత దేశంలో జనతా ప్రజాస్వామిక విప్లవం సాధనకు కార్మిక, కర్షక ఐక్యతతో వర్గ పోరాటాలు ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, భారత దేశంలో కార్పోరేట్ మతతత్వ రాజకీయాలు దేశ సంపదను లూటీ చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, పిట్టల నాగమణి, బొల్లం రాజు కార్యవర్గ సభ్యులు తోట పద్మ కొండ్రుగౌరి పల్లపు నాగేశ్వరరావు, గుండి భీమయ్య, కుంజరాజు, లక్ష్మణరావు, ఆర్ శీను, సారిక, ఎస్కే కతేజ, రవీందర్ నైనారపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గురువులను గౌరవించిన వారే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారు



## జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం, మాధాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాధాపురం పాఠశాలలో నేరుగా పదవ తరగతికి వెళ్ళి పాఠ్య బోధనాభ్యసన ప్రక్రియను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. గురువులను గౌరవించిన వారే విద్యాబుద్ధులు నేర్చుకోగలరని, వారే జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదుగుతారని, పాఠశాలలో నేర్చుకున్న అంశాలను తిరిగి ఇంటి వద్ద సాధన చేస్తూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, చక్కని వాతావరణంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో అన్ని రకాల వసతులతో పాఠశాల అలరారుతున్నదని, విద్యార్థులు చక్కగా చదువుకొని పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని కోరగా విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో జిల్లాలో ప్రథమ స్థానం పొందుతామని హామీ ఇచ్చారు. అనంతరం గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం, ఈ సంవత్సరం బడిలో నమోదు గణనీయంగా పెరగడం పట్ల ప్రధానోపాధ్యాయులు వీరగోని రమేశ్ ని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల ప్రతిస్పందన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇదే ఒరవడితో ముందుకు సాగవలసిందిగా సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంట ఎసిజిఇ త్యాగరాజన్ రవికుమార్, డిసిఇబి కార్యదర్శి చంద్రభాను, మండల విద్యాశాఖ అధికారి జి.కళావతి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పసునూరి సోమరాజు, మాధవి, శివలింగం, అశోక్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కామిశెట్టి వెంకట్ జీవితం అందరికీ ఆదర్శం

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త

**ఎల్బీనగర్, విశాలభారతి:**

నాగోల్ లోని తన నివాసానికి వచ్చిన సందర్భంగా ఆర్య వైశ్య ముద్దుబిడ్డ కామిశెట్టి ప్రభాకర్ ని ఘనంగా సన్మానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతాడో లేడో అనుకున్న పిల్లాడు మాట్లాడడం కాదు పెదాలు కదిలించి స్వరం బయటకి రాకుండా పెదాలు కదిలించి పాటలు పాడుతున్నాడు అని ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన అన్నారు. రాష్ట్రపతి అవార్డు , తెలుగు బుక్, జీనియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించాడు అని ఆయన తెలిపారు. మానసిక వైకల్యాన్ని జయించి ఆదర్శంగా నిలిచిన కామిశెట్టి వెంకట్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని కూడా కలిశాడు అని ఆయన తెలిపారు. ఆయన్ని చూసి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి అని ఆయనకు తోడుగా ఉంటాను అని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.

# సిఎస్ నేతృత్వంలో సహాయక చర్యల కమిటీ

**హైదరాబాద్:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీసారు. సంఘటనా స్థలాన్ని మంగళవారం సందర్శించనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో సహాయకచర్యల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో సభ్యులుగా డీఆర్ఎఫ్ స్పెషల్ సీఎస్, కార్మిక శాఖ సీఎస్‌ను నియమించారు.

# జూలై 14న తిరుమలగిరికి సీఎం రాక

## సీఎం చేతుల మీదుగా నూతన రేషన్ కార్డుల పంపిణీ.

**తిరుమలగిరి, విశాలభారతి:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలై 14న తిరుమలగిరి మండలానికి రానున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపారు. సోమవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని మాలిపురం గ్రామ శివారులో సీఎం సభాస్థలిని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద ప్రజలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జులై 14న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో సీఎం చేతుల మీదుగాపంపిణీ చేయనున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సుమారు మూడు నుండి నాలుగు లక్షల వరకు నూతన రేషన్ కార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేశారని అని చెప్పారు. రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి రానున్నారని ఆయన చెప్పారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా 50 వేల మంది రైతులు ప్రజలను సమీకరించనున్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రివర్గం అందరూ పాల్గొన నున్నారు అని చెప్పారు. మున్సిపల్ కేంద్రంలో ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంజూరు చేయించడం జరిగిందనారు. మున్సిపల్ కేంద్రంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను చేసి ఇంజనీరింగ్ కళాశాలగా మార్చేందుకు ప్రతిపాదన చేయగా ముఖ్యమంత్రి అందుకు అంగీకరించారని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎన్నికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు జిల్లా మంత్రుల సహకారంతో తాను నియోజకవర్గాన్ని గతంలో ఏనాడు లేనివిధంగా అభివృద్ధి చేశానని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవరావు, డిఎస్పి ప్రసన్నకుమార్, తహసిల్దార్ హరి ప్రసాద్ రావు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వై నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకర జనార్ధన్, పేరాల వీరేష్, ధరావత్ రామోజీ, మాజీ ఎంపిటిసి దుప్పెల్లి అబ్బాస్, పొంగాల దానయ్య సంతు సేవాలాల్ కమిటీ అధ్యక్షులు రాములు నాయక్ ప్రేమ్ కుమార్ సుధాకర్ రామోజీ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
1.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com







## మంత్రి సీతక్క, భట్టి విక్రమార్కని కలిసిన డిసిసి అధ్యక్షులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

సోమవారం హైదరాబాద్ నందు జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ (సీతక్క)తో పాటు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ని ప్రజా భవన్ నందు మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణాలపై చర్చించినట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చేవిటి వెంకన్న యాదవ్ లు చర్చించినట్లు తెలిపారు.



## భారీ వర్షం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

సోమవారం రాత్రి నియోజకవర్గ పరిధిలో భారీ వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. రాత్రి 7:30 గంటల నుంచి అత్తాపూర్, రాజేంద్రనగర్, శంషాబాద్, నార్సింగి, మణికొండ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు గుంతల మయంగా మారడంతో వాహనదారులు ఇక్కట్లకు గురయ్యారు.



## కార్మికుల మన్ననలను పొందిన ఉత్తమ అధికారి వై వీ శేషిరెడ్డి

### ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత

బోడుప్పల్, విశాలభారతి: కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి మన్ననలను పొందిన ఉత్తమ అధికారి వై వీ శేషిరెడ్డి అని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) గా విధులు నిర్వర్తిస్తున్న వై.వి శేషిరెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆయనను శాలువాలు, గజమాలతో ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కవిత మాట్లాడుతూ డిపో కార్మికుల సంక్షేమమే కర్తవ్యంగా వారి సమస్యలను పరిష్కరిస్తూ సంస్థ పురోగతికి నిరంతరం కృషిచేసిన ఉత్తమ ఉద్యోగి వై వీ శేషిరెడ్డి అన్నారు. సంస్థ అభివృద్ధి కొరకు ఆయన చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిరంతరం సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి, అసిస్టెంట్ మేనేజర్(మెకానిక్) సాయి సుబ్రహ్మణ్యం, సూపరిండెంట్ (ట్రాఫిక్) వెంకటేశ్వర్లు డిప్యూటీ సూపరిండెంట్(ట్రాఫిక్) లక్ష్మి, వెల్ఫేర్ బోర్డు సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## రేగా.. ముమ్మాటికీ దళిత ద్రోహి

### వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రేగా ను తప్పకుండా ఓడిస్తాం

### ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి

**మణుగూరు, విశాలభారతి:**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నుండి పినపాక నియోజక వర్గంలో ఎమ్మెల్యే గా పోటీచేసే రేగా కాంతారావు ను తప్పక ఓడించి తీరుతామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. సోమవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు, 2022 ఫిబ్రవరిలో అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించడానికి హాజరైన నాతో పాటు వచ్చిన మరి కొందరి పై కాంతారావు దాడి చేయించడంతో పాటు కేవలం దళిత వర్గాలకు చెందిన వారిపైన ఆనాటి ఎమ్మెల్యే గా ఉన్న రేగా కాంతారావు కేసులు పెట్టించడాన్నీ అయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఆనాడు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించడానికి వస్తున్న వారిలో తనతో పాటు వచ్చిన వారిని పోలీసులు అడ్డుకుంటే మొండికుంట సమీపంలో ప్రధాన రహదారి పైన ధర్నాలు చేసారని గుర్తు చేసారు. వారెవరిపై కేసులు పెట్టకుండా దళితులపైన మాత్రమే కేసులు పెట్టి దళిత ద్రోహిగా అపకీర్తిని మూట గట్టుకున్నారని అన్నారు. దళితులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని పినపాక నియోజక వర్గంలోని దళిత వర్గాలన్నిటిని కూడ గట్టుకొని రానున్న ఎన్నికల్లో రేగా ను కచ్చితంగా ఓడించి తీరుతామని అయన శబదం చేసారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణ, నరసింహారావు, నరసింహారావు, వెంకన్న, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే మా ఉద్దేశ్యం

### మార్కెట్ లో దళారి వ్యవస్థ కు అవకాశం ఇవ్వం

### త్వరలో కోహెడ లో ఏర్పాటు చేయబోయే అంతర్జాతీయ మార్కెట్ కి ముఖ్యమంత్రి చే శంకుస్థాపన.

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి.

**పెద్ద అంబర్ పేట్, విశాల భారతి:**



సోమవారం రోజున బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొనడం జరిగింది. అంతకుముందు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ఘన స్వాగతం పలికిన పాలకవర్గం, మార్కెట్ కార్యాలయం ముందు మొక్కను నాటిన ఎమ్మెల్యే రంగారెడ్డి, మార్కెట్ కి సంబంధించిన కార్యక్రమాలను త్వరలో చేపట్టబోయే కోహెడ మార్కెట్ కి సంబంధించిన ప్రాజెక్టు పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన అధికారులు,అనంతరం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీమల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే మా ఉద్దేశ్యమని, మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకు న్యాయం చేసేలా పాలకవర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు. అధిక కమిషన్లు వసూలు చేసే మార్కెట్ వ్యాపారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బాటసింగారం లాజిస్టిక్ పార్క్ లో పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేస్తే కొంతమంది భూములు మరియు షెడ్స్ అదిక రేట్లకు మార్కెట్ కి ఇచ్చారని వాటిని తగ్గించాలని లేని పక్షంలో మార్కెట్ పాలకవర్గం వాటి స్థానంలో కొత్త షెడ్స్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి,మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ రవికుమార్,జిల్లా మార్కెటింగ్ అధికారి,మహమ్మద్ రియాజ్,డి ఇ రవీందర్,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీ ఎల్, శ్రీనివాస్ తో పాటు వైస్ చైర్మన్,భాస్కర చారి,డైరెక్టర్లు,జైపాల్ రెడ్డి,బండి మధుసూదన్ రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## టియుఎఫ్ ఆధ్వర్యంలో శాంతి యూత దీక్ష

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల శాంతి దీక్ష లో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల కేంద్రం వద్ద నిర్వహించనున్న శాంతి దీక్ష స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు జెనీ గే విష్ణువర్ధన్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్కా రాములు, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ నాయకులు చిత్రం కృష్ణ ఈ యొక్క శాంతి దీక్ష స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని ఎంపీటీసీల గ్రామాల పరిధిలో త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండక బిఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకై ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలలో చర్చించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న మహిళా భృతి 2500 ఎందుకు ఇస్తలేదని,కాంగ్రెస్ ఇస్తానన్న 4000 వృద్ధాప్య పెన్షన్ ఎందుకు ఇస్తాలేదని,కాంగ్రెస్ ఇస్తానన్న 3000 నిరుద్యోగుల బృతి ఎందుకు ఇస్తలేదని,ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తా అన్నారు ఎందుకు ఇస్తలేరని, కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం ఎందుకు ఇస్తలేరని,దళిత బంధు 10 లక్షలు కాదు 12 లక్షలు ఇస్తాం అన్న సన్నాసులు ఎందుకు ఇస్తలేరని,రైతు భరోసా 16000 ఇస్తాం అని చెప్పి 12000 ఇస్తున్న అసమర్థ కాంగ్రెస్ మీద చర్చ జరగాలని,కౌలు రైతుకి కూడా రైతు భరోసా ఇస్తాం అని ఎందుకు ఇయ్యలేదని,ఒక్క సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగుల భర్తీ చేస్తా అని ఎందుకు చేయలేదని,జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వవడంలేదని, డిఎ లు పీఆర్సీ అన్ని ఇస్తాం అని ఎందుకు మోసం చేసింర్రని,ఆటో అన్నలకి ఇస్తానన్న 10,000 ఎందుకు ఇయ్యలేదని,నియోజక వర్గంలో తన ఎంఎల్ఏ జీతం అభివృద్ధి కోసం ఖర్చు పెడుతా అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎక్కడ తన జీతం ఖర్చు చేశారో చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఇంచార్జ్ ధరావత్ గాంధీనాయక్, దేవరుప్పుల ఎంపీటీసీ పరిధి ఇంచార్జ్ కొల్లూరు సోమయ్య,మండల నాయకులు ఏలా సుందర్, మాజీ మండల అధ్యక్షులు బస్వా మల్లేశం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, జోగు సోమనర్సయ్య, రాంసింగ్ నాయక్, హనుమంత్, దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేష్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

### అనుమతి లేని నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### అధిక ఫీజులు వసూళ్లు

### విద్యా వ్యాపారం చేస్తున్నా పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్

**మేడిపల్లి, విశాల భారతి:**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్‌లోని నారాయణ పాఠశాలను తక్షణమే మూసివేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో పుస్తకాలు అమ్ముతూ, విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని సోమవారం పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ.. నారాయణ పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని నారాయణ విద్యా సంస్థలలో ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు, బుక్కులు, పెన్నులు, షూ ,టై వంటివి అక్రమంగా అమ్ముతూ లాభార్జన ధ్యేయంగా నడిపిస్తున్నారని అన్నారు. జీవో 1, 10, 92, 42 లను ఉల్లంఘించి జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచారని తెలిపారు. పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్ లో పెట్టకుండా, స్మార్ట్ పేర్లను జోడిస్తూ , గ్రౌండ్, నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు లేకుండా నడిపిస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జిల్లాలో నారాయణ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడుపుతున్నాయని. ఇది విద్యను వ్యాపారంగా మలచే దిశగా తీసుకెళుతోంది. విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతోందన్నారు. వెంటనే అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని అన్వర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు అరవింద్, విద్యసాగర్, ఆదిత్య, సందీప్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను గిరిజనులు ఉపయోగించు కోవాలి

### ట్రైబల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ రూపాదేవి




**దేవరుప్పుల, విశాలభారతి:** హన్మకొండ,జనగామ జిల్లాల అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బానోత్ రూపదేవి కేంద్ర ప్రభుత్వ పథకాలను గిరిజనులు ఉపయోగించుకోవాలని కోరారు. దర్తీ అభ భగీదారి అభియాన్ పథకంలో భాగంగా సోమవారం దేవరుప్పుల మండలం, ధర్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేయగా మండల ఎంఆర్ఓ ఎ.ఆండాలు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలలో ఇంకా ప్రయోజనాలు పొందని అర్హత కలిగిన లబ్ధిదారులు ఈ పథకాలకు దరఖాస్తు చేసుకుని ఉపయోగించుకోవాలని రూపాదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి అమరేందర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ తరుణ్, మెడికల్ ఆఫీసర్ రవితేజ,ఏఈఓ సంతోష్ ,పంచాయతీ కార్యదర్శులు బి.వెంకటే శ్వర్లు,పి. సంతోషిని, ఆర్.ఉపేందర్,బి. మధు , సి ఎఫ్ ఎల్ బ్యాంకు కౌన్సిలర్ రవివర్మ ,స్వాతి ఏఎన్ఎం శ్రీదేవి ,ఆశ కార్యకర్త రమా అంగన్వాడి టీచర్ పద్మ ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు మోహన్ లాల్, ధర్మపురం క్లస్టర్ సంబంధించిన అంగన్వాడీ టీచర్లు, ఆషా వర్కర్లు, విఓఏ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గిరిజన గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టవేయాలి

### పజావాణిలో ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె

**మణుగూరు, విశాలభారతి:**

మున్సిపాలిటీ పరిధిలో సైడ్ డ్రైనేజ్ కబ్జా, ప్రహరీ గోడల నిర్మాణాలతో సమస్యలు ఏర్పడుతున్నాయని, మరోవైపు వర్షాకాలంతో ముంపు సమస్యలు పొంచి ఉన్నాయని తక్షణమే అధికారుల చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలంటూ సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్య క్రమంలో అధి కారులకు, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలజీ నగర్ లో తక్కువ స్థలంలో ఆకాశాన్నంటే రీతిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, తద్వారా ట్రాఫిక్, తాగునీటి, డ్రైనేజీ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. వెంటనే సదరు నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ కోరారు. కాలనీలో కొందరు ఇంటి యజమానులు సైడ్ డ్రైనేజ్ పై అక్రమంగా ప్రహరీ గోడలు నిర్మించడం డ్రైనేజీలో నీరు పోక కాలనీలో ముంపు సమస్యలు ఏర్పడుతున్నాయని, పేర్కొన్నారు. గతంలో 2022 వరదల సమయంలో డ్రైనేజీ కబ్జాల వల్ల మా ఇళు మునిగిపోవడాన్ని గుర్తించిన అప్పటి ఎమ్మెల్యే సైడ్ వాల్ కూల్చివేయించారని,2024 ఆగస్టు 31న వర్షం కురిసినప్పుడు 256 ఇళ్లు మళ్ళీ మునిగిపోయాయన్నారు. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.16,500 నష్టపరిహారం అందించిందన్నారు. మళ్ళీ కొంతమంది కొత్త ఇంటి యజమానులు డ్రైనేజ్ పై భాగాన్ని కబ్జా చేసి ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని, ఫలితంగా డ్రైనేజీ లో చెత్త తొలగించడానికి మార్గం లేకుండా పోయిందన్నా రు. అలాగే, వీరిలో చాలామంది ఇంట్లో వాడిన మురికి నీళ్లను రోడ్డుపైకి వదులుతున్నారని,దీని వల్ల రోడ్లు బురదగా మారి పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్నారు. ఈ సమస్యపై గతంలో తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ గా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు.